నవభూమి

జిల్లా అనుబంధం

16 ఫిబ్రవరి,2025 ఆదివారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in





స్వచ్ఛాంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో

# పాల్గొన్న సీఎం






**కందుకూరు,ఫిబ్రవరి 15,(నవభూమి)::** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజవర్గంలోని దూబగుంట గ్రామ పర్యటన కు రావడంతొ గ్రామమంతా చంద్రోత్సాహంతొ తొణికిసలాడింది.ఎటువంటి ఆర్భాటాలకు తావు లేకుండా సామాన్య వ్యక్తిలా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ గ్రామం నలుచెరుగులా పర్యటించడంతో గ్రామస్తులు ఆనందపరవశులయ్యారు. తొలుత దూబగుంట గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ముఖ్యమంత్రి గ్రామంలో భీమని హరికృష్ణ ఇంటిలో ఇంకుడుగుంతను పరిశీలించి ఆయా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మరో గ్రామస్తురాలు గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త,పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారా అని విచారిస్తూ ముందుకు సాగారు.అదే దారిలో ఎన్ సి సి విద్యార్థులు చక్కగా వరుస క్రమంలో నిలబడి ముఖ్యమంత్రి ని సాదరంగా గౌరవించారు. అనంతరం బెల్లంకొండ వెంకటేశ్వర్లు అనే ముదుసలి ఇంటి వద్ద ఆగి వారిని పరామర్శించిన ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందుతుందాయని ఆరా తీశారు. వారు సేంద్రీయ పద్ధతిలో సాగుచేసిన అరటిపండ్ల గెలను ముఖ్యమంత్రికి ఆప్యాయంగా అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దూబగుంట కుంట వద్ద ప్లాంటేషన్ ను పరిశీలించి గ్రామ మహిళలు ఆత్తింటి గోవర్ధిని,సుమలత,రమాదేవి,వీణ,భారతి లతో ముఖ్యమంత్రి మాట్లాడారు.సుమలత మాట్లాడుతూ పరిశు భ్రతను పెంపొందించడానికి స్వచ్ఛాంధ్ర 5 సూత్రాలైన వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పరిశుభ్రత,ఇల్లు,పరిసరాల పరిశుభ్రత,నీరు,గాలి పరిశుభ్రత,సామాజిక పరిశుభ్రత తదితర అంశాలను తాను ఆచరించడమే కాకుండా గ్రామస్తులకు సైతం అవగాహన కల్పిస్తున్నానన్నారు. దాంతో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ అందరూ ఇటువంటి చైతన్యం కలిగి ఉండాలన్నారు. గ్రామస్తులతొ ఆప్యాయంగా గడిపిన ముఖ్యమంత్రి అనంతరం బస్ లోనే భోజనం చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన ప్రజలతొ ముఖాముఖి కు తరలివెళ్లారు.ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి,పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్,సిడియం ఎ సంపత్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ,మాజీ శాసన సభ్యులు దివి శివరాం,పాల్గొన్నారు.





చంద్రబాబుతోనే

# స్వర్ణాంధ్ర సాధ్యం

- చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఏపి సమగ్రాభివృద్ధి వైపు పరుగులు
- చంద్రాయనిపల్లిలో చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం ఫిబ్రవరి 15 నవభూమి** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే మన రాష్ట్రం స్వర్ణాంధ్ర సాధ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్క పట్నం మండలం చంద్రాయణపల్లి కొండపై వెలసిన చెన్నకేశవ స్వామి తడకోత్సవ మహోత్సవ కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై స్వామి వారికి మొక్కు తీర్చుకున్నారు. అంతకు ముందు ఆలయ పూజరులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కి ఉరుములు కొడుతూ అపూర్వ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో ప్రగతి వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లిరెడ్డి, టీడీపీ నాయకులు గంగాధర్ , కేశవ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గుండె నొప్పితో కండ్రిగా నరసింహాపురంలో ఉపాధి కూలీ జయమ్మ మృతి



**దెందులూరు ఫిబ్రవరి 15** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తూ గుండెనొప్పి గురై ఒక ఉపాధి కూలి మృతి చెందింది. దెందులూరు జాతీయ ఉపాధి పథకం ఏపీవో దశరథ రామ్ జి . స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం దెందులూరు మండలం ముప్పవరం గ్రామపంచాయతీ పరిధిలోని కండ్రిక నరసింహపురం గ్రామానికి చెందిన గొలిమే జయమ్మ 50 సంవత్సరాలు. ముప్పవరం గ్రామ పంచాయతీ పరిధిలోని గరిక మొక్కల చెరువులో ఉపాధి కూలి పని చేస్తుండగా శుక్రవారం గుండె నొప్పి రావడంతో పని నుండి చెరువుగట్టు పైకి వచ్చేసరికి గొలిమే జయమ్మ (ఉపాధి జాబ్ కార్డు నెంబర్ (జీరో వన్ జీరో వన్ సిక్స్ త్రీ )మృతి చెందింది. దీంతో స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు.

## వివాహబంధం చాలా గొప్పది రెండు మనసుల్ని రెండు కుటుంబాల్ని ఎందరో జీవితాలతో ముడిపడి ఉన్నదే కుటుంబ వ్యవస్థ



**దెందులూరు ఫిబ్రవరి 15 నవభూమి** కుటుంబ వ్యవస్థ చాలా ప్రాముఖ్యత కలిగినదని రెండు మనసుల్ని రెండు కుటుంబాల్ని ఎందరో వ్యక్తుల సమూహ అభివృద్ధికి కుటుంబ వ్యవస్థ. వివాహ వ్యవస్థ చాలా ప్రాముఖ్యమైనదని ఈ రోజుల్లో కుటుంబ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కృషిచేయవలసిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. అడప రాఘవా అన్నారు. దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామానికి చెందిన ఆర్కే బోర్వెల్ అదినేత. దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ వివాహ వార్షికోత్స వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. నేటి యువత కొంతమంది కుటుంబ వ్యవస్థ అన్న వివాహ వ్యవస్థను చాలా తేలిగ్గా తీసుకుంటున్నారని కానీ ఎలా వ్యవస్థ కుటుంబ వ్యవస్థ బలోపేతం అయితేనే బాగుంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వివాహా వార్షికోత్సవం సందర్భంగా దెందులూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలి



**దెందులూరు ఫిబ్రవరి 15 నవభూమి** ఆంధ్రుల ఆరాధ్య దైవం తెలుగు వారి సత్తాను ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన యుగపురుషుడు అటు సినీ రంగంలోనూ ఇటు రాజకీయ రంగములోను మకుటం లేని మహారాజుల ఎలిగిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రుల ఆరాధ్య దైవంగా పేరుపొందిన నందమూరి తారక రామారావు కు కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ఇవ్వాలని దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామానికి చెందిన రైతు సంఘం నేత రాయపాటి వెంకటరామారావు డిమాండ్ చేశారు. ఎన్నో తరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలతో పాటు ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ అన్న నందమూరి తారక రామారావుకు భారతరత్న బిరుదు ఇవ్వాలని కోరుతున్నారని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలని ఆయన కోరారు

# పరిశుభ్రత ఎక్కడ ఉంటే..అక్కడే ఆరోగ్యం

- ◆ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా రాజుపాళెంలో భారీ మానవహారం
- ◆ పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర ప్రశంసనీయం
- ◆ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**కోవూరు,ఫిబ్రవరి 15,(నవభూమి)::**మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్టే.. పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రజలందరూ శ్రద్ధ చూపాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు.స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ సందర్భంగా కొడవలూరు మండల పరిధిలోని రాజుపాళెంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని.. అధికారులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పూలమాల వేసిన ఘన నివాళులు అర్పించారు.అనంతరం భారీ మానవ హారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు.దైనందిన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.పరిశుభ్రత ప్రతిఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. పరిశుభ్రత అనేది ఒక రోజుతో అయిపోయే కార్యక్రమం కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర సాకారమవుతోందన్నారు.పరిసరాల పరిశుభ్రత యొక్క ఆవశ్యకత తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర కీలకమన్నారు.మన ఇంటిని,మన ఊరిని,మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి నెలలో మూడో శనివారంనాడు ప్రత్యేకంగా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు.ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా,ప్రజలందరి భాగస్వామ్యం ఉండేలా మీడియా కూడా చొరవ చూపాలన్నారు. స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని, ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతపై మహిళలు చొరవ తీసుకోవాలని కోరారు.అనంతరం స్థానిక సమస్యలపై ప్రజలనించి వినతి పత్రాలు స్వీకరించిన పెన్షన్లు,ఇళ్ల స్థలాలకు సంబంధించి స్థానిక సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు మందపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరకట మల్లికార్జున్,బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, ఎస్ సి తువ్వూరు ప్రవీణ్ కుమార్, మందపాటి రమణారెడ్డి,సిద్దార్థ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు

# లేకుండా పరిష్కరించండి

- ◆ ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- ◆ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్స్ నిరంతరం క్లీన్ చేయండి

**నెల్లూరు,ఫిబ్రవరి 15,(నవభూమి)::**రానున్న వేసవి సందర్భంగా తలెత్తే తాగునీటి సమస్యలు అధిగమించేలా అప్రమత్తంగా వుండాలని గ్రామీణ నీటి సరఫరా సంస్థ అధికారులనుకోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ హ్యాండ్ బోర్లు, బోర్ వెల్స్ సమస్యలు ఎక్కడైనా వుంటే పంచాయతి సర్పంచులతో మాట్లాడి త్వరతగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు.రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులకు సంబంధించిన మోటార్ల రిపేర్లు ఏవైనా వుంటే త్వరగా చేయించడంతో పాటు ప్రత్యామ్నాయంగా అదనపు మోటారును కూడా అందుబాటులో వుంచుకోవాలని సూచించారు. వేసవిలోప్రభుత్వం నుంచి వచ్చే కంటింజెన్సీ గ్రాంట్స్ ను స్థానిక అవసరాలను పరిగణలోనికి తీసుకొని ప్రణాళిక బద్ధంగా వినియోగించాలన్నరు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులు స్తున్న నేపథ్యంలో స్థానిక సర్పంచులు, పంచాయతి కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకర్స్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని ఆదేశించారు. తాత్కాలిక ప్రాతిపదికన ట్యాంకర్స్ ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్న కొన్ని గ్రామాలకు పైప్ లైన్స్ ద్వారా నీరు సరఫరా చేసే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తినా 24 గంటలలో పరిష్కారం అయ్యేలా అప్రమత్తంగా వుండాలన్నారు.ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతి కార్యదర్శులు,సర్పంచులతో వాట్సఫ్ గ్రూప్ క్రియేట్ చేసుకొని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అందుబాటులో వుండాలని కోరారు.సురక్షిత తాగునీటి సరఫరాలో సమస్యలేవైనా వుంటే తన దృష్టికి తేవాలని జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ సమీక్షా సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా సంస్థ డిఇ శ్రీనివాసులు రెడ్డితో పాటు నియోజకవర్గ పరిధిలోని 5మండలాల ఎఈలు ,పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి,టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, ఇందుకూరుపేట,బుచ్చి,కోవూరు మండలాల టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, బత్తుల హరికృష్ణ,ఇంతా మల్లారెడ్డి,అడపాల శ్రీధర్ రెడ్డి,మదన్ మోహన్ రెడ్డి,జనసేన నేత చప్పిడి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైసిపి యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని జన్మదిన వేడుకలు





**దెందులూరు ఫిబ్రవరి 15 నవభూమి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఏలూరు జిల్లా యువజన వైసీపీ విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు జన్మదిన వేడుకలు వైసీపీ నాయకులు కార్యకర్తలు మధ్య అంగరంగ వైభవంగా కనుల పండుగ గా జరిగాయి. పలు గ్రామాలు నుంచి వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కామిరెడ్డి నాని బాబు భారీ కేకును కట్ చేసి పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలను వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కామిరెడ్డి నాని బాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌కు అందరు సహకారం అందించాలి

### దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి తహసిల్దార్ సుమతి

**దెందులూరు ఫిబ్రవరి 15** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుతూ ఇంటి చుట్టూ మురుగునీరు నిల్వ లేకుండా చూస్తూ ప్రభుత్వ లక్ష్యాలు కనుగొనంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరి సహకారం అవసరమని దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి దెందులూరు తాసిల్దార్ బి సుమతి అన్నారు. శనివారం నియోజకవర్గ ముఖ్యమైన దెందులూరు లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా దెందులూరు గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు ఇంచార్జ్ మండల విస్తరణ అధికారి అనూష ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దెందులూరు విజయ నగేష్ బి ఆర్ డి నర్సింగ్ కాలేజీ కరస్పెండెంట్ సుగిశెట్టి నూకరాజు. విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగనవాడి ఆశ పలువురు ప్రజా పరిధిలో పాల్గొన్నారు







### పండుగ వాతావరణంలో సంత్ శ్రీ సేవాలాల్

# మహారాజ్ జయంతి ఉత్సవాలు

- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ
- సేవాగడ్ పవిత్రమైన స్థలం
- సేవాగడ్ లో భోజనశాలను త్వరగా పూర్తి చేస్తాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







**అనంతపురం, ఫిబ్రవరి 15 : నవభూమి** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వెలసిన సేవాగడ్ పవిత్రమైన, ముఖ్యమైన స్థలమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం గుత్తి మండలం సేవాగడ్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను స్థానిక పండుగగా ప్రకటించి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారని, అందుకనుగుణంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ప్రభుత్వం జయంతి ఉత్సవాల కోసం 50 లక్షల రూపాయలను మంజూరు చేసిందని, ఉత్సవాల నిర్వహణకు పెట్టిన ఖర్చు అంతా అందిస్తామన్నారు. దేశంలో బంజారాలు వివిధ ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారి స్వస్థలం గుత్తి మండలం సేవాగడ్ లో ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. సేవాగడ్ దేశంలో ముఖ్యమైన, పవిత్రమైన స్థలమన్నారు. సేవాగడ్ లో భోజనశాల ఏర్పాటుకు ఎంపీ నిధుల నుంచి పదిలక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, భోజనశాలను త్వరగా పూర్తి చేస్తామన్నారు. కర్ణాటక, ఇతర ప్రాంతాల్లో కూడా బంజారాలు ఉన్నారని, వారు అందరితో మంచి సంతృప్తికర సంబంధాలు కలిగి ఉంటారని, వారు కష్టపడి చదివి పరీక్షలు రాసి ఉద్యోగులు సంపాదిస్తారని, అయినా వారి మూలస్థలాన్ని మర్చిపోయేవారుకాదన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండుగ వాతావరణంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రకటించారని, సేవాలాల్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారు చూపిన బాటలో నడవాలని ఈ జయంతి ఉత్సవాలకి ఘనంగా ఏర్పాట్లు చేశారన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భారతదేశాన్ని సనాతన ధర్మానికి పుణ్యభూమి, కర్మభూమిగా కొలుస్తున్నామని, వందల ఏళ్ల కిందటే సంప్రదాయాన్ని గౌరవించడం కోసం గురజాడ అప్పారావు, రాజా రామ్మోహన్రావు, జ్యోతిబాపూలే, పుట్టపర్తి సత్యసాయి బాబా, తదితరుల చరిత్రను తెలుసుకున్నామని, వారి కోవలోనే సంత్ సేవాలాల్ మహారాజ్ ఆనాడే జంతుబలులు ఇవ్వకూడదని, దురాచారాలు మానుకోవాలని పిలుపునిచ్చారని, అలాంటి మహనీయుని ఆలోచనలను మనం కొలుచుకోవాలన్నారు. సేవాగడ్ మంచి పుణ్యస్థలం అని, ఇక్కడ భోజనశాల కోసం 10 లక్షల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. ప్రభుత్వం గిరిజన జాతి అభివృద్ధికి అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. గిరిజనుల పిల్లలందరినీ తల్లిదండ్రులు బాగా చదివించుకోవాలన్నారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను బాగా చేసిన ఆర్డీఓ, డిఎస్పీ, డిఎల్డివో, డిటిడబ్ల్యుఓ, ఎంపిడిఓ, తహసీల్దార్ లు, ఆర్డబ్ల్యుఎస్, ట్రాన్స్కో డిఈలను, సిడిపిఓ, సిఐ, మున్సిపల్ కమిషనర్ లను జిల్లా కలెక్టర్, ఎంపీలు శాలువా కప్పి సన్మానించారు. తదనంతరం జిల్లా కలెక్టర్, ఎంపిలను సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. లిఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, డిఎస్పీ శ్రీనివాస్, డిఎల్డివో విజయలక్ష్మి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ జగన్నాథరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర నాయక్, వైస్ ప్రెసిడెంట్ కేశవ నాయక్, జనరల్ సెక్రెటరీ అస్వర్త నాయక్, ట్రెజరర్ ముని నాయక్, ఎంపిడిఓ ప్రభాకర్, తహసీల్దార్ ఓబులేసు, ఆర్డబ్ల్యుఎస్, ట్రాన్స్కో డిఈలను, సిడిపిఓ, సిఐ, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం








## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన టిడిపి నేత రాము గౌడ్

### కంఠమనేనివారి గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన టిడిపి నేత





**దెందులూరు ఫిబ్రవరి 15 నవభూమి** మండలంలోని చల్ల చింతలపూడి శివారు కంఠమనేని వారి గూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు వేమన రామ గౌడ్ కొబ్బరికాయ కొట్టి జాతీయ ఉపాధి పథకం పనులను ఉపాధి ఏపీవో దశరథరాంజీతో కలిసి ప్రారంభించారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించడం జరుగుతుందని పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పించడం జరుగుతుందని ఉపాధి పథకం ఏపీవో దశరథరాంజీ తెలిపారు

## ఆకాశవాణి రైతు దినోత్సవంలో జడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ

**అనంతపురం ఫిబ్రవరి 15 నవభూమి** ప్రసార భారతి, అనంతపురము వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి సమావేశ భవనం లోఏర్పాటు చేసిన "ఆకాశవాణి రైతు దినోత్సవం-2025" కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల లు వేసి, అక్కడ నుండి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లోని సమావేశ ప్రాంగణం వరకు జోడెద్దుల బండిలో సంప్రదాయబద్ధంగా చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన వ్యవసాయ సంబంధిత పనిముట్లు, పోషకాలు ఇతర ఇన్ పుట్స్ కి సంభందించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పరిశీలించారు, అనంతరం చైర్ పర్సన్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశానికి రైతు వెన్నెముక, ఆలాంటి వెన్నెముకకు వెన్నుదన్ను లేకుండా పోతున్న రోజుల్లో, రైతన్నను కాపాడుకుని, భావి తరాలకు ఆదర్శంగా చూపాల్సిన భాద్యత దేశ ప్రజలందరిపైన ఎంతైనా ఉందని తెలియజేసారు. మన పుట్టుకకు మూలం అమ్మ,నాన్న అయితే మన బ్రతకడానికి కారణం, తన నాలుగు వేళ్ళు భూమిలోకి పంపి, మన నాలుగు వేళ్ళు మన నోట్లోకి వెళ్ళేలా చేస్తున్న రైతన్న అని కొనియాడారు. ప్రస్తుత టీవీ, నెట్, మొబైల్ లేని సమయంలో రైతన్నలకు దిక్షుచిగా, అండగా ఉన్నది రేడియో మాధ్యమం, రైతన్నలకు పొలంలో, ఇంటి దగ్గర, రచ్చబండల దగ్గర పాడి-పంట, అన్నదాత ఇలా ఎన్నో కార్యక్రమాలు ద్వారా వ్యవసాయానికి సాయం అందించినది ఘనత రేడియో కి దక్కుతుంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు, ఎంత టెక్నాలజీ పెరిగినా వ్యవసాయంలో రైతన్నల ఎదుగుదలకు రేడియో చేసిన కృషి, ప్రసార భారతి వారి కృషి ఎప్పటికి మరువలేనిది అని ఈ సందర్భంగా తెలియజేశారు.



# ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం

- ఓడి చెరువులో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ప్రజా సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు
- అర్జీదారులకు వారంలోపు పరిష్కారం చూపండి



**అనంతపురం ఫిబ్రవరి 15 నవభూమి** ప్రజల సమస్యల పరిష్కారం కోసం మనమంతా జవాబుదారీగా పనిచేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. ఓడి చెరువు మండలం ఐటిఐ కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సమస్యలపై కార్యాలయాల చుట్టూ అదే పనిగా త్రిప్పుకోవద్దని అధికారులకు సూచించారు .సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల వద్దకు అర్జీదారులు వస్తే వారంలోపు పరిష్కారం చూపాలని ఆదేశించారు. గ్రీవెన్స్ లో ఎక్కువుగా భూ వివాదాలు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆస్తి ప్రజల హక్కు అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.గ్రీవెన్స్ లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి పరిష్కారం చూపాలని అధికారులకు కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఐటి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. సత్యసాయి జిల్లా లో కీయా లాంటి పరిశ్రమలు రావడం వలన ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. మన పుట్టపర్తి నియోజకవర్గంలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందరం కలసి కట్టుగా పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోదామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులు హంద్రీ నీవా నీటితో నింపితే ప్రజల తలరాత మారుతుందని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు.త్వరలో అసైన్ మెంట్ కమిటీ రాగానే సాగుదారులకు పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. 22 ఏ భూములను, చుక్కల భూముల సమస్యకు పరిష్కారం కొంత ఆలస్యమవుతుందనీ అన్నారు. ముఖ్యంగా త్రాగునీరు , విద్యుత్ రోడ్లు డ్రైనేజీ ఇంటి స్థలాలు, పట్టాలు నూతన గృహాలు పింఛన్లు మంజూరు కు త్వరలో పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, డిఎస్పీ విజయకుమార్, సిఐ నరేంద్ర రెడ్డి , నియోజవర్గ జన సేన ఇన్ ఛార్జ్ పత్తి చంద్రశేఖర్,ఎస్ఐ వెంకటనారాయణ ,తహశీల్దార్ ఆనంద ఆచారీ , ఎంపీడీఓ



విల్సన్ , ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు ,మండల కన్వీనర్లు జయచంద్ర ,మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, కన్వీనర్లు గోపాల్ రెడ్డి, మైలే శంకర్ ,టీడీపీ ,జన సేన,బిజెపి పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొరిశపాడు రిజర్వాయర్

# పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవ భూమి :** కొరిశపాడు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. ఎర్రం చిన్నపోల్ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి శనివారం అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు 100శాతం పనులు పూర్తి అయినందున 1వ డివిజన్ ప్రధాన కార్యాలయంను ఒంగోలు నుండి బాపట్లకు తరలించుటకు సహేతిక కారణంలను తెలుపుతూ ప్రతిపాదన తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆయన ఆదేశించారు.గుండ్లకమ్మ రిజర్వాయర్ నుండి 1.33 టీఎంసీలతో బాపట్లలో 20వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఏర్పాటు చేయబడిన కొరిశపాడు రిజర్వాయర్ పనులను మ్యాప్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీహరి జిల్లా కలెక్టర్‌కు వివరించారు.కొరిశపాడు రిజర్వాయర్‌లో మిగిలిన పనులను పూర్తి చేయుటకు కావలసిన భూమిని సేకరించుటకు చర్యలు తీసుకోవాలన్నారు.భూమిని ప్రస్తుతం మార్కెట్ విలువ మేరకు లెక్క కట్టి నిధుల కొరకు ప్రతిపాదన తయారు చేయాలన్నారు.ఎల్ఏ స్థాయిలో ఉన్న పనులను అవార్డు స్థాయికి తీసుకురావాలన్నారు. పెద్దారు,తూర్పుపాలెం స్ట్రక్చర్‌కు కావలసిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలను తయారుచేయాలన్నారు. కొరిశపాడు రిజర్వాయర్‌కి సంబంధించి సర్వే వివరాలపై ఆరా తీశారు.స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు కావలసిన రికార్డుల విషయంలో కొరిశపాడు తహసిల్దార్లను సహకరించాలని ఆయన ఆదేశించారు. రిజర్వాయర్ పూర్తి చేయుటకు సంబంధించి ఎల్ఏ,ఆర్అండ్ఆర్, పనులను కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలను తయారు చేయుటకు చర్యలు తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతిని అయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్,చీరాల వాటర్ రిసోర్స్ డిప్యూటీ ఇంజనీర్ సుజాత,ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

### దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్





**ఒంగోలు, ఫిబ్రవరి 15 (నవభూమి)** దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యం లో సంతపేట రంగభవన్ దగ్గర దివ్యాంగుల హాస్టల్ వద్ద దివ్యాంగులకు నిరుపేదలకు నెలకు సరిపడ బియ్యము, నిత్యవసర వస్తువులు పండ్లు కాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ వికలాంగుల శాఖఏడి అర్చన మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ ఫేక్ మహబూబ్ దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు అందించడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని గతంలో దివ్యాంగులకు జీవనోపాధికి కుట్టుమిషన్లు అందించారని తెలిపారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు వృద్ధులకు దివ్యాంగులకు మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు .ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ నిస్సయిలైన ఎందరో పేదలకు ఆర్థికంగా అండగా నిలిచారు తెలిపారు. ఒంగోలు నగరంలో దోస్తీ ఫౌండేషన్ సేవలు విస్తరించి ఎక్కువమంది పేదలకు సేవ చేయాలని కోరారు. ఈ సేవ కార్యక్రమంలో నత్తన శ్రీనివాస రావు దివ్యాంగుల హాస్టల్ నిర్వాహకులు శివ కృష్ణారెడ్డి. రమణయ్య నరాల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు దెందులూరు హైస్కూల్లో అంగన్వాడి టీచర్లకు శిక్షణ



**దెందులూరు 15నవభూమి** గర్భిణీలు బాలింతలు చిన్నారులకు మంచి పౌష్టికాహారం క్రమశిక్షణతో విద్య అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలు కనుగొనంగా అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆటపాటలతో కూడిన ఆకర్షణతో కూడిన విద్యను అందిస్తూనే వారికి మంచి క్రమశిక్షణ ఆలోచన విధానం చిన్ననాటి నుండి టెక్నాలజీకి అనుగుణంగా మెదడు పనితీరు పనిచేసే విధంగా చిన్నారులను తీర్చిదిద్ద వలసిన బాధ్యత అంగన్వాడి టీచర్ల పై ఉందని పెదపాడు ప్రాజెక్టు సిడిపిఓ కే విజయలక్ష్మి . ఏ సిడిపిఓ సునీల్అన్నారు. మండలంలోని దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెక్టార్ సూపర్వైజర్లు చిట్టమ్మ .పద్మభూషణం. శ్రీదేవి ఆధ్వర్యంలో అంగనవాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చిన్నారి పిల్లల కోసం ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ గర్భిణీలు బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ అంగన్వాడి కేంద్రాలను సమర్ధవంతంగా నడుపుతూ గర్భిణీలు బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహార లోపం లేకుండా సేంద్రీయ కూరగాయలు ఆకుకూరలతో మంచి ఆహారాన్ని అందిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ. పద్మభూషణం శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని మూడవ రోజు కూడా నిర్వహించారు టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేంద్రాలను పరిశుభ్రతతో వ్యక్తిగత పరిశుభ్రత కలిగి చక్కగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని టీచర్లకు ఏసీడీపీఓ సునీల్ రాజశేఖర్ సూచించారు

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలను

# కట్టడి చేసేందుకే పల్లెనిద్ర

**బాపట్ల -నవభూమి :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకే పల్లెనిద్ర కార్యక్రమమని అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని మున్నావారిపాలెంలో పల్లెనిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ పాల్గొన్నారు. ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించి ఆ ప్రాంతంలో నివాసముండే చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క సమాచారాన్ని ప్రజల నుండి సేకరించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజల యొక్క సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు స్థానికంగా జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను దృష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక చట్ట వ్యతిరేక



కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించిన సమాచారం తెలపాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ శాఖకు అందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలన్నారు. ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారే ఎక్కువ శాతం మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం వారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. హెల్మెట్ ధరిస్తే తల మెడ భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లాలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ

# కేసులు నమోదు కాలేదు

**అమలాపురం ఫిబ్రవరి 15 నవభూమి.** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ స్పష్టం చేశారు అంగన్వాడీ కేంద్రాలు. పాఠశాలలో. సంక్షేమ వసతి గృహాలలో పిల్లలకు కోడిగుడ్డును అందించడం తిరిగి ప్రారంభించవలసినదిగా ఆదేశించారు. పిల్లలకు బాగా ఉడికిన కోడి గుడ్లను అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అమలాపురం కలెక్టరేట్లో బర్డ్ ఫ్లూ మీద కలెక్టర్ పశువర్ధక శాఖ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 52 కమర్షియల్ పౌల్ట్రీ ఫార్మర్స్ లో 32 లక్షల కోళ్లు పౌల్ట్రీ లలో 24 లక్షలు కోళ్లు ఉన్నాయని వీటిలో ఇంతవరకు లక్షణాలు కనిపించలేదని పశువర్ధక శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు చుట్టుప్రక్కల జిల్లాలో కూడా బార్డర్ ఫ్లూ కేసులు స్టెబిలైజ్ అయ్యాయని జిల్లాలో 41 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు వివరించారు పౌల్ట్రీ యజమానులు బర్డ్ ఫ్లూ కేసులు ఏమైనా దాచి పెడుతున్నారా ఇతర రాష్ట్రాల నుంచి చుట్టుపక్కల జిల్లాల నుంచి కోళ్లు జిల్లాలోకి సరఫరా అవుతున్నాయా అని అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు ఎటువంటి బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కానందున చుట్టుపక్క జిల్లాలో కూడా కేసులు స్టెబి వాయిస్ అవుతున్న నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలు సంక్షేమ వసతుగృహాలలో తిరిగి కోడిగుడ్లను పిల్లలకి అందించాలని ఆదేశించారు



:కలెక్టర్ మహేష్ కుమార్

కోడిగుడ్లను బాగా ఉడికించి మాత్రమే పిల్లలకి అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు గత కొన్ని రోజులుగా బర్డ్ ఫ్లూ కారణంగా జిల్లాలో 10 సెక్పోస్టులు ఏర్పాటు చేసి కోళ్ల కోళ్ల ఉత్పత్తులను జిల్లాలోకి రావడం పై ఆంక్షలు విధించడం జరిగిందని ప్రస్తుతం కేసులు స్టెబిలైజ్ అయిన నేపాధ్యంలో ఆరోగ్య వంత మైన కోళ్లను జిల్లాలోకి అనుమతించాలని అధికారులను ఆదేశించారు కోడిగుడ్లు మాంసం విక్రయదారుల మీద కూడా ఎటువంటి ఆంక్షలు విధించవద్దని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు మాంసం విక్రయ దారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు పశువర్ధక శాఖ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ రెడ్డి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కే లక్ష్మీనారాయణ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 17న రాయదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

## డివిజన్‌కు సంబంధించి రాయదుర్గం ఏపిడి, డ్వామా కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ

## రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 15 : నవభూమి** ఈనెల 17వ తేదీన రాయదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి రాయదుర్గం పట్టణంలోని ఏపిడి, డ్వామా కార్యాలయంలో ఈనెల 17వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదు.

# హాలహర్విలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి15(నవభూమి):** గ్రామాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేద్దామని పంచాయతీ కార్యదర్శి సుజాత పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు,టిడిపి నాయకులు శనివారం నందవరం మండలం హాలహర్వి గ్రామంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.ఇకపై ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్ గా జరుపుకోవాలన్నారు.గ్రామంలో డంపింగ్ యార్డ్ నందు చెట్లను నాటి,ప్రతి ఇంటికి పొడి,తడి చెత్త డబ్బాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు దావీదు,టిడిపి గ్రామ అధ్యక్షులు బోయ నాగరాజు,టిడిపి నాయకులు జగన్నాథ్ రెడ్డి,ప్రభుదాసు మణికుమార్,కిష్టప్ప,ఆనంద్,సురేష్ ఏసేపు,బోయ కాసిం,కార్పెంటర్ కాజా,మాబు, ఇమ్మానియేలు,డేవిడ్,జాన్ మరియు సచివాలయ సిబ్బంది కాజా,స్వాతి,ఏఎన్ఎం శైలజ,ఆశ వర్కర్ లలితమ్మ,బిడిసి రంగన్న,పారిశుధ్య కార్మికులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, నవభూమి:**రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ వినతులు అన్నీ సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు,కాస సాగర్, వెలగల శ్రీనివాస్ రెడ్డి,సాధనల శ్రీను పడాల బుల్లి కొండారెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ వినతులు అన్నీ సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు,కాస సాగర్, వెలగల శ్రీనివాస్ రెడ్డి,సాధనల శ్రీను పడాల బుల్లి కొండారెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఈతకోట విద్యార్థుల ప్రతిభ



**రావులపాలెం, నవభూమి:** ఈ ఏడాది జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఈతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఈతకోట హెచ్ఎం కే ఎస్ వి కృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు. లంకె దినేష్, అడగళ్ళ బిందులక్ష్మీప్రియ, షేక్ ఆయేషా, కోసూరి సుగుణ, సిహెచ్ లక్ష్మీప్రియ, వల్లపురెడ్డి దీపిక, ఏపుగంటి సంజన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ కు సెలెక్ట్ అయ్యారన్నారు. రావులపాలెం మండలం మొత్తానికి 14 మంది సెలెక్ట్ కాగా అందులో సగం మంది ఈతకోట హై స్కూల్ నుండి ఎంపిక కావడం విశేషం.విద్యార్థులను వారికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులందరినీ పాఠశాల ఎస్ఎంసి పిప్పర రమేష్ వైస్ చైర్మన్ కె. నాగమణి గ్రామ సర్పంచ్ సుబ్బలక్ష్మి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ నాగార్జున ఎంపీటీసీ సభ్యులు సీతారత్నం హరిబాబు ప్రశంసించారు.

# రాజశేఖర్‌ని గెలిపించాలని కోరుతూ ఉపాధ్యాయ వర్గాన్ని కలిసిన టిడిపి బృందం

**కొత్తపేట ,నవభూమి:**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సంబంధించి ఎన్ డి ఏ కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని కోరుతూ కొత్తపేట మండలం ఎన్డీయే సభ్యులు ఉపాధ్యాయులును కలసి విజ్ఞప్తి చేశారు.వానపల్లి ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించుకుంటున్న ఉపాధ్యాయ వర్గాన్ని శనివారం ఉదయం సర్పంచ్ పల్లి భీమారావు ఆధ్వర్యంలో టిడిపి బృందం కలిసింది .. ఓట్లు అభ్యర్థించింది... కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జీ, క్లస్టర్ ఇంచార్జి పల్లి ఏసు, కొత్తపేట నీటి సంఘం అధ్యక్షుడు బండారు వీరబాబు, వానపల్లి పార్టీ అధ్యక్షుడు నూకల వీరన్న, ఉప సర్పంచ్ గనిశెట్టి వీరేష్, యూనిట్ ఇంచార్జిలు అప్పారి శ్రీను, సిద్దాబత్తుల బహదూర్, ముళ్ళ మోహనరావు, దూనబోయిన ఏడుకొండలు, బన్ను తదితరులు పాల్గొన్నారు...



# శ్రీ రామలింగేశ్వర స్వామి టెంకాయల వేలం





**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి 15 (నవభూమి):**శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు మహాశివరాత్రి సందర్భంగా ఎండోమెంట్ అధికారులు,టిడిపి నాయకులు శివారెడ్డి గౌడ్ శనివారం టెంకాయల వేలం పాటను నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం గురజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా వేలంపాట అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందవరం ఎస్ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి బందోబస్తు కల్పించారు. 9 మంది గ్రామస్తులు పదివేల రూపాయలను డిపాజిట్ చెల్లించి హోరాహోరీగా వేలంపాటలో తలపడ్డారు.చివరిగా గురజాల గ్రామానికి చెందిన కె.మల్లికార్జున 1లక్ష 38 వేల రూపాయలకు వేలం పాటను దక్కించుకున్నారు. మహోత్సవ సమయంలో అధికారులు నిర్ణయించిన రేటుకు మాత్రమే భక్తులకు టెంకాయలను విక్రయించాలని అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అధికారుల తెలిపారు.మహాశివరాత్రి ఉత్సవాలలో రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి లక్షల్లో భక్తులు సందర్శిస్తారు.వారికి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు,గ్రామ పెద్దలకు సూచించారు.

# ముస్లింలకు చంద్రబాబు మరో..రంజాన్ కానుక

## ముస్లింల ఆత్మబంధువు చంద్రబాబు

## రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్



**గుంటూరు, ఫిబ్రవరి 15 (నవభూమి)** ముస్లింల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో ఉన్నారు అనడానికి నిదర్శనం రంజాన్ తోఫా మరియు పవిత్ర రంజాన్ మాసంలో ఉద్యోగస్తులకు గంట సడలింపు ఇస్తూ విహోజారీ చేయడమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ శనివారం అయినా ఒక ప్రకటనలో మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముస్లింలకు రంజాన్ తోఫా పథకం అమలు చేసింది. దీని ద్వారా రంజాన్ మాసంలో పేద ముస్లింలకు అవసరమైన నిత్యావసర వస్తువులు అందించే వారు. ఈ పథకాన్ని అప్పట్లో ఐదేళ్ల పాటు విజయవంతంగా అమలు చేసినా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పక్కనబెట్టేసిందన్నారు ఇప్పుడు దాన్ని పునరుద్ధరించాలని తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనికి కొనసాగింపుగా ఇవాళ రంజాన్ మాసానికి సంబంధించి ప్రభుత్వం మరో ఉత్తర్వు జారీ చేసిందని. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ ఆఫీసుల నుంచి ఓ గంట ముందుగానే ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 2 నుంచి 30వ తేదీ వరకూ రంజాన్ మాసం మొత్తం ఇలా అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గంట ముందు ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. ఇందులో టీచర్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది మి ఇలా అందరికీ వెసులుబాటు ఇచ్చారని మహమ్మద్ ఖలీలుద్దీన్ పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా ఈ వెసులుబాటు ఇచ్చారు. గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమ పథకాలు అన్నిటికీ తూట్లు పొడిచిందని చెప్పారు తెలియజేస్తాం పార్టీ ద్వారా మాత్రమే ముస్లింలకు సంక్షేమం అభివృద్ధి లభిస్తుందని ఆయన తెలిపారు.

# ఊర్దూ భాష ఉద్దండ కవి .. గాలిబ్ ఘనంగా 156 వర్ధంతి



**బాపట్ల, ఫిబ్రవరి 15 (నవభూమి)** ఊర్దూ భాష పూర్తిగా భారత దేశంలోనే రూపొందిన భాష అని, ఈ భాషను ప్రపంచ వ్యాప్తంగా ప్రజ్వలింప చేసిన కవి గాలిబ్ అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన మహాకవి గాలిబ్ 156 వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. గాలిబ్ రచించిన "దీవానా ఏ గాలిబ్ "అనే కావ్యాన్ని తెలుగు మహాకవి దాశరధి గారు "గాలిబ్ గీతాలు" అనే పేరుతో తెలుగులో అనువదించారని తెలియజేశారు. ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ గాలిబ్ ప్రణయ విరహ కవిగా ప్రసిద్ధి చెందారన్నారు. వారి సాహిత్యంలో నాటి సామాజిక స్థితిగతులు మానవతావాదం సామ్యవాద ధోరణులు కూడా కనిపిస్తాయిని అన్నారు. ప్రముఖ నటులు మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ గాలిబ్ సాహిత్యం ప్రపంచంలోని అనేక భాషలలో అనువదింపబడి ప్రపంచ స్థాయి సాహితీవేత్తల ప్రశంసలు పొందిందన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ గాలిబ్ ఒక్క గజల్ ప్రక్రియలోనే కాక కసీదా, నజం, రుబాయి వంటి ఉర్దూ సాహిత్యప్రక్రియ ల్లో కూడా చాలా గొప్ప సృజన చేశారని తెలియజేశారు. సాహితీ భారతి సభ్యులు డి శామ్యూల్ మాట్లాడుతూ గాలిబ్ లేఖలు కూడా ఉర్దూ సాహితీ జగత్తులో గొప్ప సాహిత్యంగా మన్ననలు పొందినవని కొనియాడారు. ఈ సభలో మర్రి మల్యాద్రి రావు ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు గాలిబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# అగసనూరులో ఘనంగా శివపార్వతుల రథోత్సవం



**కోసిగి ఫిబ్రవరి - 15 (నవభూమి )** కోసిగి మండల పరిధి అగసనూరు గ్రామం లో శివపార్వ తుల రథోత్సవం వైభంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం శ్రీ విశ్వలింగేశ్వర స్వామి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శివపార్వతులకు పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకుడు కే. ఈరన్న మాట్లాడుతూ జాతరలో భాగంగా ప్రతి సంవత్సరములో శనివారం రుద్రాభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చన, హోమము, గణపతి పూజ, శ్రీ సూక్తం, పురుషసూక్తము, నవగ్రహ రుద్రాభిషేకం, స్వా హకార హోమము మొదలగు కార్యక్రమంలో నిర్వహించమన్నారు. ఉదయం 11 గంటలకు30నిమిషాలకు పూర్ణహారతి, అమ్మవారికి కళ్యాణ మహోత్సవము, మంగళహారతి జరిగాయి. మంత్రాలయం నియోజకవర్గం తుంగభద్ర నది తీరాన అగసనూరు గ్రామంలో వెలసిన ఏకైక కాశీ (నర్మద) లింగము దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదం స్వీకరించి భక్తులు వారి యొక్క జన్మ సార్ధకము చేసుకున్నారు. సాయంత్రం 5 గంటలకు పార్వతి పరమేశ్వర రథోత్సవములో భక్తులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. అనంతరం శివపార్వతులను రథంపై ఏర్పాటుచేసి గ్రామవీధుల గుండా నృత్యాలు, మంగళవాయిద్యాలు, టపాసులు కాలుస్తూ శివ స్వాములు చేత ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధగ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## 33 వ వార్డ్ టిడిపి అధ్యక్షులు ఐయినంపూడి షాలెం రాజు



**బాపట్ల - నవభూమి :** వేగేశన ఫౌండేషన్,శంకర్ కంటి ఆసుపత్రి–పెదకాకాని,బాపట్ల జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 33 వ వార్డ్ టిడిపి అధ్యక్షులు ఐయినంపూడి షాలెం రాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని టిడిపి ఆఫీస్ పక్కనగల టౌన్ హాల్‌లో ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.నియోజకవర్గ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన తెలిపారు.

# కోసిగిలో ఫుట్బాల్ టోర్నమెంట్ ప్రారంభం



**కోసిగి ఫిబ్రవరి 15( నవభూమి )** మండల కేంద్రమైన కోసిగిలోని మౌంట్ కార్మెల్ పాఠశాలలో 17వ తేదీన జరగనున్న రేణుక ఎల్లమ్మ జాతరను పురస్కరించుకొని ఎం సి ఎస్ ఎఫ్ సి క్రీడాకారుల ఆధ్వర్యంలో ఫుట్బాల్ టోర్నమెంట్ ప్రారంభమైంది. శనివారం మధ్యాహ్నం పాఠశాల గ్రౌండ్ లో ఫాదర్ థామస్ చేతుల మీదుగా టోర్నమెంట్ ప్రారంభించారు. ఇందులో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి కింద ప్రజల సహకారంతో 30వేలు రూపాయలు ద్వితీయ బహుమతి కింద బుల్లి విజయ్ 20 వేల రూపాయలు, తృతీయ బహుమతి కింద అమృత క్లినిక్ డాక్టర్ మల్లికార్జున 10వేల రూపాయలు అందజేయనుటట్లు తెలిపారు అలాగే మొదటి ద్వితీయ బహుమతి గెలుపొందిన వారికి 13 వేల రూపాయలు విలువచేసే ట్రోఫీలను తిప్పలదొడ్డి అంజి, తృతీయ బహుమతి వారికి మల్లికార్జున ట్రోఫీ ని అందజేయనున్నట్లు ఆర్గనైజర్స్ ఆకాష్ సందీప్ ఆకిరాలు తెలిపారు. 17వ తేదీన జాతర రోజున ఫైనల్స్ మ్యాచ్ నిర్వహించినట్లు క్రీడాకారులు తెలిపారు.

# రేపటి తరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** రేపటి తరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో 32వ వార్డు చంగల్ రాయుడు తోటలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారము స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి పట్టణాల్లో,పల్లెల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేటు సంస్థలలో, రైల్వే స్టేషన్‌ల్లో,ఆర్టీసీ బస్టాండ్‌లో శుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారన్నారు. ప్రతిరోజు గృహాలలో,పరిశ్రమల్లో,హాస్పటల్లో వచ్చే వ్యర్థ పదార్థాలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు.మున్సిపాలిటీల్లో,పల్లెల్లో ప్రజలు వ్యర్థ పదార్థాలను సేకరించడానికి మూడు రకాల డస్ట్ బిన్లను గృహాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్లాస్టిక్ వస్తువులు వాడకం మానవజాతికి మనం మనుగడకు పెను ప్రమాదంగా ఉందన్నారు.ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన సూచించారు.32 వార్డు చంగల్ రాయుడు తోటలో చెత్త నుండి సేకరించిన ఎరువు ద్వారా పూల మొక్కలు,పండ్లతోటలను సాగుచేస్తున్న పుష్ప అనే మహిళ గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.పుష్ప అనే మహిళను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా స్ఫూర్తి ప్రశంసనీయం

- ఎన్టీఆర్ ఆశయాలకు ప్రతిరూపం ట్రస్ట్
- ట్రస్టు ద్వారా లక్షల మందికి ప్రాణదానం విద్యాదానం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**పర్చూరు, ఫిబ్రవరి 15 (నవభూమి)** సమాజ సేవ, శ్రేయస్సు కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బందికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ఆశయాలకు ప్రతిరూపం ట్రస్ట్ అని కొనియాడారు.ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వుని, ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ట్రస్ట్ అన్నారు. 1997లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమై, 28 ఏళ్ల ప్రస్థానంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు నిరంతరం అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చేందుకు ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి, యువనేత లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, బసవతారకం హాస్పిటల్ చైర్మన్ , ఎమ్మెల్యే బాలకృష్ణ అనునిత్యం ప్రజాసేవలో కొనసాగుతున్నారన్నారు. ఆపన్నులకు చేయూతనిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ఆ నిర్వచనీయమన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగు ప్రజలకు విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత త్రాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సులను ఎన్టీఆర్ ట్రస్ట్ గెలుచుకుందన్నారు.అనేకమందికి ప్రాణదానం విద్యాదానం చేసిన ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్ దేనన్నారు.ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందుగా భరోసా ఇచ్చేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్ అని గుర్తు చేశారు. స్త్రీ శక్తితో మహిళలు సొంత కాళ్లపై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులో నింపాయన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆశయాల మేరకు స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్:మంత్రి ఆనం
- ఆత్మకూరులో పలుకార్యక్రమాల్లో మంత్రి ఆనం

**ఆత్మకూరు ఫిబ్రవరి 15 నవభూమి** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నాయని ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరారు. స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆత్మకూరులో ఆయన ప్రారంభించారు. ప్రతి నెలా 3వ శనివారం ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల్లో జరగాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జనసేన, బీజేపీ, టీడీపీ మూడు పార్టీల కలయికతో తీసుకున్న ఈ నిర్ణయం దేశంలోను, రాష్ట్రంలోనూ ఎలాంటి విఘాతం లేకుండా విజయవంతంగా నిర్వహిస్తా మన్నారు.మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే.. మన ఇల్లు శుభ్రంగా ఉంటే మన రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనలో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.ఒక ప్రాంతం, గ్రామంలో కాదు.. 175 నియోజకవర్గాల్లో చేయాలన్నది మన చంద్రబాబు ఆలోచన. ఒక రోజుతో కాకుండా ఇది ఒక స్ఫూర్తితో చేయాలి. అప్పుడే ప్రజలకు కూడా దీనిపై అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.ఏ ప్రాంత ప్రతినిధి ఆయా ప్రాంతంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.పరిశుభ్రతను సాధించడంతో దేశంలోనే ముందుస్థానంలో ఉండాలని సీఎం చంద్రబాబు ఆలోచన అని ప్రతి ఒక్కరిలో మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్న సంకల్పం ఉండాలి అనే ఆలోచన, స్ఫూర్తి కలిగించే ప్రయత్నమే ఈ స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఉద్దేశమన్నారు.ప్రతి 3వ శనివారం ఒక్కో ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని అధికార యంత్రాంగంతో సమన్వయపరచుకుని కార్యాలయాలు, గ్రామాలు, వార్డులు, పట్టణాలు అన్ని కూడా పరిశుభ్రంగా ఉండాలే చూసుకోవాలి. ఇందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని,మన ప్రాంతాన్ని మనం పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే మన బిడ్డలకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ఎటువంటి కాలుష్యం లేని ఆహారం, గాలి, మంచి నీటిని అందించగలుగుతా మన్నారు.తడి చెత్త -పొడి చెత్త అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించుకుని ప్రజలతో మమేకమై కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కోటిపల్లి నరసాపురం రైల్వే పనులపై హైకోర్టు స్టే





**అమలాపురం. ఫిబ్రవరి 15. నవభూమి.** కోటిపల్లి నర్సాపూర్ రైల్వే లైన్ భూసేకరణకు సంబంధించి 25 ఏళ్ల క్రితం సేకరించిన భూమికి సంబంధించి తమకు న్యాయం చేయాలని భట్నవిల్లి గ్రామ రైతులు గౌరవ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు పనులను నిలుపుదల చేయాలని స్టే ఇచ్చింది. న్యాయవాది రమేశ్‌చంద్ర వర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భూమి ధరలను ఇప్పించాలని లేదా తమ భూములను తిరిగి ఇచ్చేయాలని రైతులు పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. భట్నవెల్లి గ్రామానికి చెందిన రైతు పేరురు వైద్యనాథం మరియు 24మంది రైతులు 40 ఎకరాల భూమిలో వరి సాగు చేస్తున్న భూ యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును హైకోర్టు న్యాయవాది మంగెన శ్రీరామరావు వాదించారు. దీంతో రైల్వే పనులు ఉన్న నిలుపుదల చేస్తూ గౌరవ హైకోర్టు స్టే ఇచ్చిందని న్యాయవాది తెలిపారు.

## డీఎస్సీ-2008 నియామకంలో హెచ్ఆర్ఏ ప్రామాణికంగా తీసుకోకూడదు - టీపీటీఎఫ్

**మహబూబాబాద్ ఫిబ్రవరి 15, నవభూమి :** డీఎస్సీ-2008 ఆధారంగా నియమితులయ్యే ఉపాధ్యాయులను హెచ్ఆర్ఏ (హౌస్ రెంట్ అలవెన్స్) ప్రాంతాల్లో కాకుండా ఇతర ప్రాంతాల పాఠశాలలకు కేటాయించేందుకు అధికారులు తీసుకున్న నిర్ణయం అనుచితమని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే పునర్విచారించాలని అధికారులను కోరారు. శనివారం నిర్వహించిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్ఆర్ఏ ప్రాంతాల్లో నియామకం కాబడిన ఉపాధ్యాయులు కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్నందున వారి నియామకంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. పైగా, వారు కేవలం బేసిక్ పే మాత్రమే అందుకుంటున్నందున, దూరప్రాంతాలకు తరలింపు జరిగితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు ఉద్యోగాన్ని వదిలే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో, హెచ్ఆర్ఏ ప్రమాణంగా కాకుండా, అవసరమైన చోట ఖాళీలను పూరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైన శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు పాపావత్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలి

**తొర్రూరు-నవభూమి :** గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ప్రారంభించారు.ఈ పోటీలో వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఆటలలోనే కాకుండా అన్ని విభాగాల్లో మంచి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్

# అద్వైత్ కుమార్ సింగ్ హాస్టల్ సందర్శన





**మహబూబాబాద్, ఫిబ్రవరి 15 నవభూమి:** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం మహబూబాబాద్ జిల్లాలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టళ్లను సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆయన విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి, వసతి గృహాల నిర్వహణను సమీక్షించారు.ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె హాస్టల్‌లోని డైనింగ్ హాల్ వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థి శశి మానేంద్రతో మాట్లాడి, సాయంత్రం అందించే స్నాక్స్, చదువుపై ఆయన అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్‌ను సందర్శించిన కలెక్టర్, డైనింగ్ హాల్ పరిశీలనతో పాటు విద్యార్థులకు అందుతున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపుల వద్ద ఉన్న అపరిశుభ్రమైన వాతావరణాన్ని వెంటనే తొలగించాలంటూ అధికారులను ఆదేశించారు.పదో తరగతి విద్యార్థులు ప్రభాస్, పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడిన కలెక్టర్, హాస్టల్‌లో అందుతున్న సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న ఆహారం, విద్యా పరిస్థితులపై వారితో చర్చించారు.వసతి గృహాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు సానిటేషన్ సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచిస్తూ, విద్యార్థుల అకడమిక్ ప్రగతికి సిబ్బంది కృషి చేయాలని ఆకాంక్షించారు.వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్శనలో సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

